# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 10-11-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93, Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక:78 పేజీలు:6 వెల: రూ.1/-


## అత్యధిక సంఖ్యలో ఇండియాలోనే క్షయ వ్యాధి కేసులు

### – ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడి

న్యూఢిల్లీ నవంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్: అత్యధిక సంఖ్యలో క్షయ కేసులు ఇండియాలోనే నమోదు అయినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. 2022లో భారత దేశంలోనే ఆ కేసుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు ఓ రిపోర్టులో తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కేసుల్లో ఇండియాలోనే 27 శాతం టీబీ కేసులు ఉన్నట్లు గుర్తించారు. మొత్తం 28.2 లక్షల కేసులు ఉన్నాయని, దాంట్లో 12 శాతం అంటే 3.42 లక్షల మంది ఆ వ్యాధికి బలైనట్లు రిపోర్టులో తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం.. 30 దేశాల్లో 87 శాతం టీబీ కేసులు ఉన్నట్లు తేలింది.భారత్ తర్వాత అత్యధిక టీబీ కేసులు ఉన్న దేశాల్లో ఇండోనేషియా(10 శాతం), చైనా(7.1 శాతం), ఫిలిప్పీన్స్(7 శాతం), పాకిస్థాన్(5.7 శాతం), నైజీరియా(4.5 శాతం), బంగ్లాదేశ్(3.6 శాతం), కాంగో(3 శాతం) ఉన్నాయి. అయితే భారత్‌లో క్షయవ్యాధి కేసుల సంఖ్య తగ్గుతూ వచ్చినట్లు రిపోర్టులో పేర్కొన్నారు. 2015లో ప్రతి లక్ష మందిలో 258 మంది క్షయ వ్యాధిగ్రస్తులు ఉండేవారు, అయితే 2022 నాటి ఆ సంఖ్య 199కి పడిపోయినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ తన రిపోర్టులో తెలిపింది. కానీ ప్రపంచ సగటుతో పోలిస్తే చాలా ఎక్కువే ఉన్నట్లు తెలిసింది.

## కేసీఆర్ వస్తే ఒక్కడే రాడు, వెంబడి చాలా వస్తయ్..

# నియోజకవర్గ రూపురేఖలే మారిపోతయ్: సీఎం కేసీఆర్



కామారెడ్డి, నవంబర్ 9: కేసీఆర్ వస్తే ఒక్కడే రాడని, వెంబడి చాలా వస్తాయని కామారెడ్డిలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ అన్నారు. తాను కామారెడ్డి నుంచి పోటీ చేస్తే ఈ నియోజకవర్గ రూపురేఖలే మారిపోతాయని చెప్పారు. ఏడాదిన్నర, రెండేళ్లలో కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాలకు బ్రహ్మాండంగా నీళ్లు తెచ్చి చూపిస్తానని, ఇది నా వాగ్దానమని సీఎం శపథం చేశారు. కాబట్టి ప్రజలు ఎవరికి ఓటు వేస్తే మేలు జరుగతదో బాగా ఆలోచించి ఓటేయాలని ఆయన కోరారు.

'పోయిన ఎన్నికల్లో గంప గోవర్ధన్‌గారు ఇక్కడి నుంచి పోటీ చేసినప్పుడు కామారెడ్డిని జిల్లా చేస్తం అని హామీ ఇచ్చిన. ఆ మేరకు కామారెడ్డిని జిల్లా చేసుకున్నం. మెడికల్ కాలేజీని కూడా తెచ్చుకున్నం. జిల్లాలోని నాయకులతోపాటు గంప గోవర్ధన్ గారు తనను ఇక్కడి నుంచి పోటీ చేయాలని కోరారు. అందుకే వాళ్ల కోరిక మేరకే ఇయ్యాల ఇక్కడి నుంచి పోటీ చేసిన. కేసీఆర్ వస్తే ఒక్కడే రాడు. వెంబడి చాలా వస్తయ్. కేసీఆర్ వెంట కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాలకు ఏడాదిన్నర, రెండేళ్లలోపు నీళ్లు వచ్చి పారుతయ్. ఇది నా వాగ్ధానం. పెండింగ్‌లో ఉన్న కాళేశ్వరం పనిని ఆగమేఘాల మీద పూర్తి చేసి ఈ నియోజకవర్గానికి, ఎల్లారెడ్డి నియోజకవర్గానికి బ్రహ్మాండంగా నీళ్లు తెచ్చి చూపిస్తా' అన్నారు.

'కేసీఆర్ వెంట చాలా వస్తయ్. విద్యుత్ సంస్థలు వస్తయ్. ఎడ్యుకేషన్ సంస్థలు వస్తయ్. పరిశ్రమలు వస్తయ్. మీరు ఊహించని అభివృద్ధి జరుగుతది. కామారెడ్డి పట్టణంతోపాటు ఇక్కడి పల్లెల రూపురేఖలు కూడా మారుతయ్. చాలా అద్భుతమైన నియోజకవర్గంగా కామారెడ్డిని తయారు చేసే బాధ్యత నాది. అందుకు మీ సహకారం కావాలి. మీరు ఒకటి రెండు సార్లు బాగా ఆలోచించి ఓటేయాలి. ఎవరికి ఓటేస్తే నియోజకవర్గానికి, రాష్ట్రానికి మేలు జరుగుతదో బేరిజు వేసుకోవాలి. అంతేతప్ప ఆగమాగమై ఓటు వేయొద్దు' అని సీఎం సూచించారు.

కామారెడ్డి గడ్డతోటి నాకు పుట్టుక నుంచే అనుబంధం ఉన్నది: సీఎం కేసీఆర్

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో హైస్పీడ్‌తో దూసుకుపోతున్న సీఎం కేసీఆర్ గురువారం కామారెడ్డిలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడారు. కామారెడ్డితో తనకు పుట్టుక నుంచే అనుబంధం ఉందని చెప్పారు. తన తల్లి పుట్టింది కామారెడ్డిలోనేనని, చిన్ననాడు తాను ఇక్కడే పెరిగానని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా కామారెడ్డితో తనకు ప్రత్యేక అనుబంధం ఉన్నదని తెలిపారు. కామారెడ్డి గురించి సీఎం కేసీఆర్ ఇంకా పలు విషయాలు చెప్పారు.

'కామారెడ్డిలో తనకు దీవెన ఇవ్వడానికి వచ్చిన అశేష జనవాహినికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. కామారెడ్డి గడ్డతోని నాకు పుట్టుక నుంచే సంబంధం ఉన్నది. బీబీ పేట మండలం కోనాపూర్ గ్రామాన్ని గతంలో పోసానిపేటగా పిలిచేది. మా అమ్మ పుట్టింది ఆ ఊర్లోనే. ఆరుగొండలో మా మేనమామలు ఉండేది. చిన్నప్పుడు మా అమ్మ, అమ్మమ్మతోటి వచ్చినప్పుడు రైలు కట్ట పక్కన బాదల్ సింగ్ అనే మార్వాడి ఇంట్ల ఉండేది. అడ్తిలో ఆరుగొండకు చెందిన నిమ్మల జివ్వారెడ్డి గారి అడ్తి చాలా ఫేమస్ అడ్తి. మేం అక్కడ కూడా ఉండేది' అని సీఎం గుర్తు చేసుకున్నారు.

'కామారెడ్డితో అంతకు మించిన అనుబంధం ఏందంటే.. మన నీళ్లలో ఎంత దోపిడీ జరిగిందో ప్రజలకు తెలియజేయడానికి తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించిన తర్వాత 45 రోజులపాటు జలసాధన ఉద్యమాన్ని చేసినం. అప్పుడు పార్టీ నుంచి మండలానికో బ్రిగేడియర్‌ను వేసినం. నా అదృష్టం కొద్ది కామారెడ్డి మండల బ్రిగేడియర్‌గా నేనే ఇక్కడికి వచ్చి పనిచేసిన. గులాబీ కూలీ చేసి పరేడ్ గ్రౌండ్ సభకు పోవాలని నాడు పార్టీ పిలుపునిస్తే ఎక్కడి వాళ్లు అక్కడ కూలీ పనిచేసి నిధులు రాబట్టిండ్రు. నేను కూడా ఇక్కడి దేశాయ్ బీడీ ఫ్యాక్టరీలో కూలీ పనిచేసిన' అని సీఎం చెప్పారు.'తెలంగాణ ఉద్యమ ప్రారంభంలో కామారెడ్డి న్యాయవాదులు అందరికంటే ఎక్కువ చైతన్యం చూపించారు. ఇక్కడ న్యాయవాదిగా ఉన్న మా బావగారు రామారావుగారు, మిత్రుడు తిరుమల్‌రెడ్డిగారి నాయకత్వంలో కామారెడ్డి బార్ అసోషియేషన్ తెలంగాణ కోసం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఇలా తీర్మానం చేసిన తొలి బార్ అసోషియేషన్ కామారెడ్డి బార్ అసోషియేషన్. అది ఉద్యమానికి చాలా ఊపునిచ్చింది. అనంతరం కామారెడ్డిలో ఉద్యమం ఉవ్వెత్తిన ఎగిసి, యావత్ తెలంగాణ ఉప్పెనలా తయారై తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నం' అన్నారు.


## గజ్వేల్‌లో నామినేషన్ దాఖలు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్



సిద్దిపేట, నవంబర్ 9: గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మూడోసారి పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ తన నామినేషన్ పత్రాలను ఆర్వో కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఎర్రవల్లి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో గజ్వేల్‌కు వెళ్లారు కేసీఆర్. నామినేషన్ దాఖలు అనంతరం గజ్వేల్ నుంచి హెలికాప్టర్‌లో కామారెడ్డికి కేసీఆర్ బయల్దేరారు కేసీఆర్. అక్కడ మధ్యాహ్నం 2 గంటల లోపు కేసీఆర్ నామినేషన్ దాఖలు చేయనున్నారు. అనంతరం అక్కడ నిర్వహించే బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించనున్నారు. కేసీఆర్ ప్రసంగంపై జనాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కోనాయిపల్లి వేంకటేశ్వరాలయంలో సీఎం కేసీఆర్ శనివారం ప్రత్యేక పూజలు చేసిన సంగతి తెలిసిందే. నామినేషన్ వేసే ముందు ప్రతిసారి సీఎం కేసీఆర్ కోనాయిపల్లి స్వామివారి ఆశీస్సులు తీసుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. ఆలయంలో తొలుత ధ్వజస్తంభానికి మొక్కి గుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు నామినేషన్ పత్రాలను స్వామి వారి సన్నిధిలో పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు పూజలు నిర్వహించి నామినేషన్ పత్రాలను అందించి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం సీఎం కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి శాసనసభకు వేసే(రెండు సెట్లు) నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశార

## నిర్మల్‌లో నామినేషన్ దాఖలు చేసిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



నిర్మల్, నవంబర్ 9: మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి నిర్మల్ బీఆర్ఎస్అభ్యర్థిగా అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. నిర్మల్ ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. నామినేషన్ దాఖలు కంటే ముందు మంత్రి తన నివాసంలో ప్రత్యేక పూజలు చేశారు. నిర్మల్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుంచి పెద్దఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. నిర్మల్ పట్టణం ఎటు చూసినా గులాబీమయంగా మారింది. అడుగడుగునా ప్రజలు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్

హైదరాబాద్ , నవంబర్ 9:బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉన్నాయి. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో వెల్లువలా చేరుతున్నారు. తాజాగా మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్(రాజీఎఎష్ట్రజీనితి అష్ట్రజీనిటతీజీబవనెష్ట్రజీతీ) బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సంభాని చంద్రశేఖర్ ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ..తన 50 ఏళ్ల కాంగ్రెస్ జీవితానికి కాంగ్రెస్ పార్టీలో తనకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు, తాను ఖమ్మం జిల్లాతో పాటు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గెలుపునకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## ప్రచారం రథంపై నుంచి కిందపడ్డ మంత్రి కేటీఆర్

ఆర్మూర్ నవంబర్ 9ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఆర్మూరు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రమాదం చోటుచేసుకుంది. ప్రచార రథం రెయిలింగ్ విరగడంతో మంత్రి కేటీఆర్ ప్రచారం రథంపై నుంచి కిందపడ్డారు. మంత్రి కేటీఆర్‌తోపాటు ఎంపీ సురేష్‌రెడ్డి, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి కూడా ప్రచార రథంపై నుంచి కిందపడ్డారు. ఈ ప్రమాదంలో మంత్రికి, ఇతర నేతలకు స్వల్ప గాయాలయ్యాయి.ప్రచారం రథం నడుపుతున్న వ్యక్తి ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో వాహనం రెయిలింగ్ విరిగిపోయింది. దాంతో నేతలకు పట్టుదొరకక కింద పడిపోయారు. ప్రచార రథం రెయిలింగ్ విరగగానే భద్రతా సిబ్బంది పట్టుకోవడంతో నేతలకు పెను ప్రమాదం తప్పింది

### నేటి కందం- నేటికి అందం


నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

కం॥ శాంతికి - సామాజికపు

క్రాంతికి - మన బడుగు జనుల తెన్నుల లోనన్

కాంతికి - పెంపొందించగ

స్వాంతము తో వృద్ధి చేయవలయును సైన్సున్!!



-రాధశ్రీ

(నవంబర్ 10: శాంతికోసం అభివృద్ధి కోసం సైన్సు అభివృద్ధి దినం..)

సెల్:9494481210

## సిరిసిల్ల జిల్లా ప్రజలు తల ఎత్తుకునే విధంగా పని చేసాను : మంత్రి కేటీఆర్



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 9:(నేటి నిజం ప్రతినిధి): నాకు రాజకీయ భిక్షని ప్రసాదించిన నియోజకవర్గం సిరిసిల్ల సిరిసిల్ల ప్రజల ఆశీర్వాదంతోనే గెలిచి సిరిసిల్ల అభివృద్ధి చేసాను అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. సిరిసిల్ల నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలో ఉన్న కేటీఆర్ తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. సిరిసిల్ల నుంచి కేటీఆర్ ఐదోసారి బరిలో నిలిచారు. నామినేషన్ దాఖలు కంటే ముందు కేటీఆర్ ప్రగతి భవన్‌లో ప్రత్యేక పూజలు చేసిన సంగతి తెలిసిందే.


అనంతరం ఆయన మాట్లాడుతూ.. సిరిసిల్ల జిల్లా ప్రజలు తల ఎత్తుకునే విధంగా పనిచేసాను. ఎట్లుండే సిరిసిల్ల ఇప్పుడు ఎలా అయిందనేది ఆలోచన చేయాలన్నారు. రాష్ట్రంలో సిరిసిల్ల అభివృద్ధిలోనే ముందున్నది. కేసీఆర్ ఆశీర్వాదంతో తొమ్మిది ఏండ్లు మంత్రిగా పనిచేసాను. గౌరవ మెజారిటీతో తిరిగి గెలిపిస్తారని నమ్మకం ఉందన్నారు. తానే క్యాండెట్ అనే విధంగా ప్రజలు నాలుగుసార్లు గెలిపించారు. ఇంటింటికి ప్రగతి నివేదికలు పంపుతామన్నారు. నేను సిరిసిల్లకి ఏం చేసాను, కాంగ్రెస్, బీజేపీ ఏం చేశాయో చూడాలన్నారు.

రాజీలేని పోరాటం చేస్తున్న కేసీఆర్ పై కాంగ్రెస్, బీజేపీ దండయాత్ర కు వస్తున్నాయని మండిపడ్డారు. గుజరాతీ వారు దండయాత్ర చేయడానికి వస్తే ఊరుకుందమా ? చేవలెని, సాతగాని వాళ్లు బీజేపీ, కాంగ్రెస్ నాయకులు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరెంటు కావాలా, కాంగ్రెస్ కావాలా..కన్నీళ్లు కావాలా..నీళ్లు కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు.

సీఎం కేసీఆర్ ఎన్నడూ కులం, మతం పేరుతో కుంపట్లు పెట్టలేదని గుర్తు చేశారు. ఎన్నికలు రాగానే కులం, మతం అంటున్నారు. కులపిచ్చి, మతపిచ్చి ఉన్న నాయకులు మనకు అవసరమా? అని సూటిగా ప్రశ్నించారు. ఢిల్లీ వాడు వచ్చి దండయాత్ర చేస్తుంటే ఊరుకుందమా? తాత్కాలిక పైసలు, మందుకు లొంగిపోతే దీర్ఘకాలం బాధపడుతామన్నారు. తెలంగాణ గొంతుక పోగొట్టుకుంటే మళ్లీ బాధపడాల్సి వస్తదని ఇంటి పార్టీ బీఆర్ఎస్‌ను గెలిపించుకుంటే కష్టాలు తీరుతాయన్నారు.

## "దారి చూపిన దశాబ్ది " సంకలనాన్ని ఆవిష్కరించిన కేటీఆర్

### -రచయిత రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ కు అభినందనలు



హైదరాబాద్ నవంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ఢిల్లీ పెద్దలు, పరాయి రాష్ట్ర గద్దల చేతిలో పావులుగా మారిన రాష్ట్ర కాంగ్రెస్, బిజెపి నాయకులు ఎన్ని పొర్లుదండాలు పెట్టినా, మళ్ళీ తెలంగాణ దే ఘణ విజయమని రాష్ట్ర మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గురువారం ప్రగతి భవన్ లో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ వ్యాసాల సంకలనం"దారి చూపిన దశాబ్ది" పుస్తకాన్ని మంత్రి కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పదేళ్ల రాష్ట్ర ప్రగతి పథం దేశ పాలనా చరిత్ర లో నూతన అధ్యాయమని అన్నారు.సాగు, సంక్షేమ, పారిశ్రామిక రంగాల్లో సీఎం కేసీఆర్ అమలుచేసిన విధానాలు అద్భుతమైన ఫలితాలనిచ్చాయ న్నారు .దేశంలో ఒకటో, రెండో రంగాల్లో మిశ్రమ ఫలితాలకే క్షీర విప్లవం, హరిత విప్లవమని కాంగ్రెస్,బిజెపి సర్కార్ లు డబ్బా కొట్టుకున్నాయని,కానీ అన్ని రంగాల్లో మన తెలంగాణ రాష్ట్రం సాధించిన పదేళ్ల ప్రగతి విప్లవాన్ని బుద్ధి జీవులు ఎంత ప్రజల్లో భావవ్యాప్తి చేయాలో అర్థం చేసుకొని,భాధ్యత తీసుకోవాలని కోరారు. తన వ్యాసాల ద్వారా తెలంగాణ రాష్ట్ర పురోగతిని ఎత్తి పట్టడంతో పాటు, బిజెపి, కాంగ్రెస్ ల అమానవీయ రాజకీయ నైజాన్ని బహిర్గతం చేస్తున్న ఆంజనేయ గౌడ్ కృషి ప్రశంసనీయమన్నారు.

ఆలోచన పరులు కీలకమైన ఎన్నికల సంధర్భంగా క్రియాశీల పాత్ర పోషించి,బీఆర్ఎస్ గెలుపు లో భావవ్యాప్తి కి సారధ్యం వహించాలని అన్నారు.అనంతరం ఆంజనేయ గౌడ్ సారధ్యంలో పాల మూరు గాయకుడు రేలారే ప్రసాద్ రచించి, ఆలాపించిన "గుండెకత్తుకు ఒదమా..గులాబీ జెండాను'' పాటను సహితం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్ సి రవీందర్ రావు,మాజీ ఎంఎల్ సి కర్నె ప్రభాకర్,తెలంగాణ గాయకుడు రేలారే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సనత్‌నగర్‌లో నామినేషన్ దాఖలు చేసిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్, నవంబర్ 9:సనత్‌నగర్ నియోజవర్గం అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్..సికింద్రాబాద్‌లోని నార్త్ జోన్ జీహెచ్ ఎంసీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో ఈ రోజు నామినేషన్ వేశానని తెలిపారు. సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కానున్నారని చెప్పారు. 24 గంటలు కరెంట్ కావచ్చు, రైతులుకు సాగు నీరు కావచ్చు అన్ని రకలుగా రైతులను ఆదుకున్నామన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు తీసుకున్నామని తెలిపారు.

చరిత్రలో జరగనటువంటి అభివృద్ధి పనులు రాష్ట్రంలో జరిగాయన్నారు. దశల వారీగా పనులు చేసుకుంటూ పోతున్నామని..సనత్ నగర్ నియోజవర్గం ప్రజలు ఆశీస్సులుతో మూడోసారి గెలవబోతున్నానని ధీమా వ్యక్తం చేశారు. కరోనా కష్టాలు ఉన్నప్పుడు ప్రజలను ప్రభుత్వం ఆదుకుందన్నారు. హైదరాబాద్ నగరం అన్ని విధాలుగా అభివృద్ధి చేసామని..అన్ని వర్గాల పండగలను కూడా ఘనంగా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

## వీల్ చైర్‌లో వచ్చిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

దుబ్బాక నవంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాకలో నామినేషన్ దాఖలు చేశారు. సికింద్రాబాద్ యశోధ హాస్పిటల్ నుంచి అంబులెన్సులో దుబ్బాకకు చేరుకున్న ఆయన.. వీల్ చైర్‌లో వెళ్లి ఆర్వో కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పించారు. అంతకుముందు దుబ్బాక పట్టణంలో భారీ ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి హరీశ్ రావు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అక్టోబర్ 30న సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలో సోమవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నం జరిగిన విషయం తెలిసిందే. మిరుదొడ్డిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా చెపాల్య గ్రామానికి చెందిన గటాని రాజు.. ఎంపీ ప్రభాకర్‌రెడ్డిని పొత్తికడుపులో కత్తితో పొడిచాడు. దీంతో ఆయనను హుటాహుటిన గజ్వేల్ దవాఖానకు తరలించగా.. ప్రథమ చికిత్స అనంతరం అక్కడికి మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్‌లోని యశోద దవాఖానకు తీసుకెళ్లారు. దవాఖానలో చికిత్స పొందుతున్న ఆయన గురువారం ఉదయం దవాఖాన నుంచి అంబులెన్సులో దుబ్బాకకు వెళ్లారు.


## కాంగ్రెస్‌కు ఎందుకు ఓటేయ్యాలి..? ప్రశ్నించిన మంత్రి తలసాని



హైదరాబాద్, నవంబర్ 9:(నేటినిజం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటేయాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశించారు. నగర పరిధిలోని ముషీరాబాద్, అంబర్‌పేటలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులతో కలిసి మంత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 130 సంవత్సరాల చరిత్ర ఉన్న కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో ప్రజలు బొందపెడుతారన్నారు. దశాబ్దాల పాటు అధికారంలో ఉండి ప్రజలకు ఏం చేశారో చెప్పే ధైర్యం ఉందా? అంటూ ప్రశ్నించారు.

ఓటమి తప్పదనే భయంతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పోటీ నుంచి తప్పుకున్నారని విమర్శించారు. రెండుసీట్లు గెలిచిన బీజేపీ బీసీని ఎలా ముఖ్యమంత్రిని చేస్తుందని నిలదీశారు. కేంద్రమంత్రిగా పార్లమెంట్ నియోజకవర్గంలో గానీ.. అంబర్‌పేట నియోజకవర్గంలో కానీ ఎన్ని నిధులు ఖర్చు పెట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు. మళ్లీ రాష్ట్రం అధికారంలో వచ్చేది ముమ్మాటికి బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. అన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు యథావిధిగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## సిద్దిపేటలో నామినేషన్ దాఖలు చేసిన మంత్రి హరీశ్ రావు



సిద్దిపేట, నవంబర్ 9: మంత్రి హరీశ్ రావు సిద్దిపేటలో నామినేషన్ దాఖలు చేశారు. సిద్దిపేటలోని ఆర్వో కార్యాలయంలో రెండు సెట్ల నామినేషన్ పత్రాలను సమర్పించారు. అంతకుముందు సిద్దిపేట వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో మంత్రి హరీశ్ రావు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి సన్నిధిలో నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. అనంతరం పట్టణంలో ఈద్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేసి ఆర్వో కార్యాలయానికి బయల్దేరారు.

కాగా, మంత్రి హరీశ్ రావు 2004 నుంచి సిద్దిపేటకు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఆ ఏడాది జరిగిన ఉప ఎన్నికల్లో 24,827 మెజార్టీతో విజయం సాధించారు. 2008 ఉప ఎన్నికల్లో 58,935 మెజార్టీతో గెలుపొందారు. అప్పటి నుంచి ప్రతి ఎన్నికల్లో తన మెజారిటీని పెంచుకుంటూ వెళ్తున్నారు. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 64,014 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా తన పదవికి రాజీనామా చేసిన ఆయన.. 2010లో జరిగిన ఉప ఎన్నికల్లో 95,858 ఆధిక్యంతో విజయం సాధించారు. ఇత తెలంగాణ ఏర్పాటు తర్వాత 2014లో అసెంబ్లీ ఎన్నికల్లో 93,328 ఓట్ల మెజారిటీ, 2018 ఎన్నికల్లో 1,18,699 మెజార్టీతో విజయం సాధించి ప్రత్యర్థి పార్టీలకు కనీసం డిపాజిట్ కూడా దక్కకుండా చేశారు.

## కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే రాష్ట్రం పదేళ్లు వెనుకకు పోతది: మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట, నవంబర్ 9: కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే రాష్ట్రం పదేళ్లు వెనుకకు పోతదని రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేటలో నామినేషన్ వేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సిద్దిపేట నుంచి ఏడోసారి నామినేషన్ దాఖలు చేశానని, ఇక్కడి ప్రజలపై తనకు పూర్తి విశ్వాసం ఉన్నదని, ఈసారి కూడా మంచి మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని మంత్రి కోరారు.

సిద్దిపేట ప్రజలు తనకు కుటుంబసభ్యుల లాంటి వారని మంత్రి హరీశ్‌రావు చెప్పారు. ఇప్పటికే తనకు ఆరుసార్లు అద్భుత విజయం అందించి సేవచేసే అవకాశం ఇచ్చారని అన్నారు. ఈ ప్రాంత ప్రజాప్రతినిధిగా సిద్దిపేట ప్రజలు కోరుకున్న పనులేగాక ఇంకా ఎన్నో పనులు చేశానని చెప్పారు. గతంలో తెలంగాణలో కరువు కాటకాలు, ఆకలి చావులు, వలసలు ఉండేవన్నారు.ఇప్పుడు సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా మార్చారని మంత్రి చెప్పారు. రాష్ట్రాన్ని దేశానికే దిక్సూచిగా మార్చారని ఆయన కొనియాడారు. కాబట్టి కాంగ్రెస్, బీజేపీలకు ఓటేసి రాష్ట్రాన్ని మళ్లీ వెనక్కి పోయేలా చేయవద్దని కోరారు.

## ఇది విజయోత్సవ ర్యాలీలా ఉన్నది.. షకీల్ నామినేషన్ ర్యాలీలో ఎమ్మెల్సీ కవిత

నిజామాబాద్, నవంబర్ 9:దేశమంతా గులాబీ హవా నడుస్తున్నదని తెలంగాణ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. నిజామాబాద్ జిల్లాలోని బోధన్ నియోజకవర్గంలో గురువారం బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ సందర్భంగా బోధన్ పట్టణంలో తీసిన ర్యాలీలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. షకీల్‌ను మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు.ప్రస్తుతం దేశమంతటా గులాబీ హవా నడుస్తున్నదని, రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీదే విజయమని అన్నారు. షకీల్ నామినేషన్ ర్యాలీని చూస్తుంటే విజయోత్సవ ర్యాలీలా అనిపిస్తున్నదని ఆమె అభివర్ణించారు. ఈ జోష్ షకీల్ విజయం ఖాయమని చెబుతోందని అన్నారు.

# రోగ చికిత్స కన్న వ్యాధి నివారణే మిన్న..!

## (10 నవంబర్ "ప్రపంచ వ్యాధినిరోధకత దినం" సందర్భంగా)

వైరస్ విపత్తు కల్లోలంతో ప్రపంచ మానవాళి ప్రాణభయంతో సామాజిక క్రమశిక్షణ పాటిస్తూ, వ్యాక్సీన్ వేయించుకుంది. చికిత్స లేని భయంకర కోవిడ్–19కు టీకాలే అంతిమ పరిష్కారమని నమ్మింది. అనేక ప్రాణాంతక రోగాలకు టీకాలు అందుబాటులోకి వచ్చాయి. నవజాత శిశువు నుంచి నిండు ముసలి వరకు అందరం అవసరాన్ని బట్టి టీకాలు వేయించుకుంటున్నాం. చేతులు కాలాక ఆకులు పట్టుకోవద్దు. వ్యాధి రాక ముందే వ్యాక్సీన్‌తో అడ్డుకుంటున్నాం. ఇన్ని ప్రయత్నాలు జరిగినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా ప్రతియేటా 2 –3 మిలియన్ల పిల్లలకు పలు రకాల వ్యాధినిరోధక టీకాలను ఇప్పించని కారణంగా అకాల మరణం నమోదు కావడం విచారకరం.

### ప్రతి ఒక్కరికీ టీకా అనివార్యం:

వ్యక్తి జీవితకాలంలో పలు సంక్రమణ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలతో నిరోధించడానికి అందుబాటులో ఉన్న వైద్య సదుపాయమే వ్యాక్సినేషన్ ప్రక్రియ. ఇప్పటికీ విశ్వవ్యాప్తంగా 18.7 మిలియన్ల శిశువులు టీకాలకు దూరంగా ఉంటూ, సులభంగా భయంకర మహమ్మారుల విష వలయంలో చిక్కుకోవడం జరుగుతున్నది. అధిక జనాభా, పేదరికం, నిరక్షరాస్యత వంటి దీర్ఘకాలిక సమస్యలతో సతమతమవుతున్న భారతంలో అందరికీ టీకాలు అందించాలనే సదుద్దేశంతో ప్రవేశ పెట్టిన ప్రతిష్ఠాత్మక 'సార్వత్రిక వ్యాధినిరోధకత కార్యక్రమం (యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్)' గత 3 దశాబ్దాలుగా అందుబాటులో ఉన్నప్పటికీ, దేశంలోని 65 శాతం పిల్లలకు మాత్రమే మె?దటి సంవత్సరంలో రక్షణ లభిస్తోంది.

### మిషన్ ఇంద్రధనుష్:

భారత శిశువులు అందరికి నూటికి నూరు శాతం వ్యాక్సినేషన్ వసతులు కల్పించాలనే భారీ లక్ష్యంతో కేంద్ర ఆరోగ్యశాఖ 2014లో 'మిషన్ ఇంద్రధనుష్' కార్యక్రమాన్ని కూడా చేపట్టి, మాతాశిశు సంపూర్ణ ఆరోగ్యానికి పునాదులు వేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ ప్రపంచ శిశువుల్లో 33 శాతానికి పైగా టీకాలు అందని పిల్లలు మన దేశంలో ఉన్నారనే వాస్తవం దేశ అనారోగ్య దుస్థితిని తెలియజేస్తున్నది. విశ్వ మానవాళికి వ్యాక్సినేషన్ ప్రక్రియ ప్రాధాన్యతను వివరించేందుకు, నిరోధించగల భయంకర వ్యాధుల నుంచి జీవితకాల రక్షణ పొందేందుకు కావలసిన అవగాహన కల్పిం చేందుకు ప్రతి యేటా 10 నవంబర్ రోజున 'ప్రపంచ వ్యాధిని రోధకత దినం (వరల్డ్ ఇమ్యునైజేషన్ డే)' పాటించడం జరుగుతున్నది.

### టీకా అనగా?!

జీవ ప్రక్రియ ద్వారా తయారు చేయబడి, ఒక ప్రత్యేక వ్యాధిని జీవితకాలం నిరోధించడానికి సామర్థ్యం కలిగిన ప్రత్యేక ఔషధాన్ని టీకా లేదా వ్యాక్సీన్ అంటాం. టీకాలుఇప్పించడంతో వ్యక్తి శరీరంలో రోగనిరోధక శక్తి జీవితకాలం బలపడుతుంది. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఖరీదుకు అందుబాటులో ఉన్న టీకాలను సకాలంలో క్రమం తప్పకుండా శిశువులకు ఇప్పించాల్సిన కనీస బాధ్యత తల్లితండ్రుల మీద అధికంగా ఉన్నది. ఎలాంటి దుష్ప్రభావం లేని టీకాలను వైద్యుల సలహాలతో మాత్రమే ఇప్పించడం శ్రేయస్కరం.

### టీకాలు 240 రకాలు:

ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం 25 రకాల సంక్రమణ వ్యాధులను నిరోధించడానికి 240 రకాల టీకాలు ఉన్నాయి. 1802లో మూడేళ్ల భారత బాలిక ప్రప్రథమంగా మశూచి టీకాను తీసుకొని చరిత్ర సృష్టించింది. గత ఆరు దశాబ్దాలుగా టీకాల సహాయంతో మశూచి వ్యాధిని శాశ్వతంగా అరికట్టగలగడం ఒక వైద్యరంగ ఘన విజయంగా చెప్పవచ్చు. అతి భయంకరమైన పోలియో వ్యాధిని సమూలంగా అరికట్టేందుకు, 'పోలియోరహిత భారత్'గా 2014లో ప్రకటించేందుకు పోలియో టీకాలు అందరికి అందుబాటులో ఉండటమే కారణం.

### ముఖ్య టీకాలు:

డిప్తీరియా, మాసిల్స్, టిబి, పోలియో, రోటావైరస్, హెపటైటిస్ ఏ/బి, కలరా, మంప్స్, ర్యాబిస్, రుబెల్లా, మశూచి, టెటనస్, టైఫాయిడ్, ఎల్లో ఫివర్, డయేరియా, న్యుమోనియా లాంటి అనేక వ్యాధులకు సరైన చవకైన టీకాలు అందుబాటులో ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా యూనిసెఫ్ గుర్తించిన ప్రమాదకర వ్యాధుల్లో మిసిల్స్, పోలియో, డిప్తీరియా, వూఫింగ్ కాఫ్, డెంగ్యూ, టిబి, టెటనస్‌లకు టీకాలతోనే చరమగీతం పాడవచ్చు. శిశువుకు పూర్తి వ్యాధినిరోధక సురక్షను కలిగించడానికి ఒక డోస్ బిసిజి, మూడు డోసుల పిసివి, పోలియో చుక్కలు, రెండు డోసుల రోటా వైరస్, ఒక డోసు మిసిల్స్ టీకాలను నిర్ధేశించిన వయస్సుల్లో ఇప్పించాలి. నేటికీ హెచ్‌ఐవి/ఏయిడ్స్, హంటింగ్టన్ వ్యాధి, హైడ్రోసిఫలస్‌ల వంటి కొన్ని భయంకర వ్యాధులకు సరైన టీకాలు అందుబాటులో లేకపోవడం విచారకరం.

సార్వత్రిక వ్యాక్సినేషన్ వైఫల్యాలు:

సార్వత్రిక వ్యాక్సినేషన్‌లో వైఫల్యాలకు కారణాలుగా ప్రభుత్వ బలహీన ఆర్థిక స్థితి, ప్రజల్లో అవగాహనా లేమి, నిరక్షరాస్యత, అధిక జనాభా, వ్యాక్సీన్ కొరత లాంటి అవరోధాలను చెప్పవచ్చు. ప్రతి వ్యాక్సీన్‌కు కాలపరిమితి (ఎక్సపైరీ) ఉండడం, సకాలం అందక పోవడంతో టీకా మందులు గడువు కాలం దాటిన తరువాత వృధా కూడా అయిపోతున్నాయి. అందుబాటులో ఉన్న టీకాలను పిల్లలకు సకాలంలో ఇప్పించే ఆరోగ్య మహాయజ్ఞంలో తల్లితండ్రులు, పౌర సమాజం, స్వచ్ఛంధ సంస్థలు, ప్రభుత్వాలు తమ తమ కర్తవ్యాలను నిర్వహించాలి.

వ్యాక్సీన్ అందుబాటులో లేని హెచ్‌ఐవి లాంటి వైరస్‌లకు త్వరగా పరిశోధనా ఫలితాలతో పరిష్కారాలు రావాలని ఎదురు చూస్తూ, అవి సంక్రమించకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ, వ్యాధి సోకక ముందే నివారించుకునే ప్రయత్నాలు చేద్దాం. టీకాలతో జీవితకాల రక్షణ పొందుతాం.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

# మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా ప్రారంభోత్సవంతో సేవలు



న్యూఢిల్లీ, నవంబర్ 9:ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో యోగా థెరపీని ఏకీకృతం చేయడంలో గణనీయమైన ఆమోదం తెలుపుతూ, న్యూ ఢిల్లీలోని మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగా (MDNIY) ప్రాంగణంలో కేంద్ర ఆయుష్ మరియు ఓడరేవులు, షిప్పింగ్, ఒ జలమార్గాల శాఖ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ ఈరోజు అదనపు యోగా థెరపీ రూమ్‌లను ప్రారంభించారు. . ఈ కార్యక్రమం యోగా యొక్క ప్రచారం మరియు ప్రచారం మరియు సంపూర్ణ శ్రేయస్సు కోసం ఇన్సిటుట్యూట్ యొుక్క అంకితభావాన్ని హైలైట్ చేసింది.

ఈ కార్యక్రమంలో ప్రసంగిస్తూ, స్వీయం–అవగాహన, స్వీయ–సాక్షాత్కారం మరియు మొత్తం సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించే సాధనంగా రోజువారీ జీవనశైలిలో యోగా థెరపీని తప్పనిసరిగా చేర్చడాన్ని శ్రీ సోనోవాల్ హైలైట్ చేశారు. వెయ్యి సంవత్సరాల క్రితం భారతదేశం అభివృద్ధి చేసిన ఈ ప్రాచీన జ్ఞానాన్ని ప్రపంచంలోని ప్రతి మూలకు పంచుకోవాలని, ప్రపంచ ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడంలో భారతదేశం ప్రముఖ పాత్ర పోషిస్తుందని ఆయన నొక్కి చెప్పారు.

"మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగా చేస్తున్న కృషి నిజంగా అభినందనీయం. ఈ సంస్థను సందర్శించే వ్యక్తుల సంఖ్య దాని విశ్వసనీయత, శిక్షణ, చికిత్స, పరిశోధన మరియు శ్రేష్ఠతకు నిదర్శనం. 'భారతదేశంలో వైద్యం' అనేది ప్రమాణంగా మారే భవిష్యత్తును నేను ఊహించాను, మరియు భారతదేశం తన వనరులను మరియు నైపుణ్యాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా విస్తరింపజేస్తుంది," అన్నారాయన.

పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ రవీంద్ర కుమార్ నుండి భారత మాజీ ప్రధాని శ్రీ మొరార్జీ భాయ్ దేశాయ్ చేతితో రాసిన లేఖలను మంత్రి అందుకున్నప్పుడు ఈ సంఘటన చారిత్రక ప్రాముఖ్యతను సంతరించుకుంది. అతను మీరట్‌లోని చౌదరి చరణ్ సింగ్ యూనివర్శిటీ మాజీ వైస్ ఛాన్సలర్, మొరార్జీ దేశాయ్‌తో చాలా కాలం పాటు అనుబంధం కలిగి ఉన్నాడు.

మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగాలో అదనపు యోగా థెరపీ రూమ్‌ల ఏర్పాటు, యోగా థెరపీ ప్రయోజనాలను కోరుకునే వ్యక్తులకు సమగ్ర ఆరోగ్య సంరక్షణ సేవలను తక్షణవే అందుబాటులో ఉంచే దిశగా ఒక అడుగును సూచిస్తుంది. ఈ సంస్థ చాలా కాలంగా యోగా ఆధారిత చికిత్సా విద్య, శిక్షణ మరియు పరిశోధన రంగంలో టార్చ్ బేరర్‌గా ఉంది మరియు థెరపీ రూమ్‌ల జోడింపు యోగా థెరపీకి మరో కోణాన్ని జోడిస్తుందని భావిస్తున్నారు.

మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యోగా డైరెక్టర్ ర్రాష్ట్ర.విక్రమ్ సింగ్, యోగా మరియు శ్రేయస్సు రంగంలో ఓఆఔఎజ ఇటీవల చేపడుతున్న సంస్థ యొక్క కొనసాగుతున్న పని మరియు వివిధ కార్యక్రమాలను వివరించారు. యోగాకు అచంచలమైన మద్దతు మరియు MDNIYవిద్యార్థుల పట్ల ఆయన చూపిన దృక్పథానికి గౌరవనీయ మంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. డైరెక్టర్ MDNIY, గౌరవనీయులైన భారత మాజీ ప్రధాని మొరార్జీ భాయ్ దేశాయ్ లేఖల నిధిని ఓఆఔఎజకి పంచుకున్నందుకు డాక్టర్ రవీంద్ర కుమార్ పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

ముగింపులో, మంత్రి MDNIY విద్యార్థులతో సంభాషించారు మరియు వారి ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

# భారత దేశానికి నరేంద్ర మోడీ అవసరం ఉంది - పవన్ కల్యాణ్

అమరావతి, నవంబర్ 9:భారత దేశానికి నరేంద్ర మోడీ అవసరం అంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ తన అభిప్రాయాలను ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేశారు. ఇంకా ఏమన్నారంటే.. "మోదీ మన దేశానికి కీలకమైన ఒక దార్శనిక నాయకుడు.. ఆయన ఎన్నో సవాళ్లను అధిగమించగల సామర్థ్యాన్ని కలిగి ఉన్న నేత.. బలమైన దృక్పథాన్ని వ్యక్తీకరించడం, ఐక్యతను పెంపొందించడం.. వివిధ రంగాలలో పరివర్తనాత్మక మార్పును నడిపించడం ద్వారా దేశాన్ని మంచి భవిష్యత్తు వైపు నడిపించే సామర్థ్యం మోడీ. కి ఉంది" అని అన్నారు. దీర్ఘకాలిక అభివృద్ధి, భవిష్యత్తు తరాల శ్రేయస్సుపై ఆలోచన చేస్తారని కొనియాడారు. తన 'విజన్ 2047'ని సాకారం చేయడానికి? జనసేన పార్టీ బీజేపీకి, మోడీకి మద్దతు ఇస్తుందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# ఎస్వీ జూ పార్క్ అసిస్టెంట్ క్యూరేటర్ మాధవరావు ఇంట్లో ఏసీబీ సోదాలు- భారీగా అక్రమ ఆస్తులు గుర్తింపు

తిరుపతి, నవంబర్ 9: ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని ఫిర్యాదులు రావడంతో తిరుపతి ఫారెస్ట్ విభాగానికి చెందిన ఎస్వీ జూ పార్క్ అసిస్టెంట్ క్యూరేటర్ మాధవరావు నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. తిరుపతి ఎస్వీ జూ పార్క్ లో గత నాలుగేళ్లుగా అసిస్టెంట్ క్యురేటర్ గా విధులు నిర్వహిస్తున్న మాధవరావు ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టుకున్నాడని ఏసీబీ ఉన్నతాధికారులకు అనేక ఫిర్యాదులు అందాయి. ఈనేపథ్యంలో విజయవాడకు చెందిన ఏసీబీ అధికారులు ఏకకాలంలో ఏడు బృందాలుగా ఏర్పడి ఒకే సమయంలో బుధవారం దాడులు చేశారు..

తిరుపతి రూరల్ చేర్లోపల్లిలో నివాసం ఉంటున్న మాధవరావు నివాసంలో అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ దాడుల్లో మాధవరావు భారీగా స్థిరాస్తులు కూడబెట్టుకున్నట్టు గుర్తించారు. అందులో మాధవరావు భార్య పేరు మీద చెర్లోపల్లి గ్రామంలో 245.4 చదరపు అడుగుల జి ప్లస్ టు హౌస్ బిల్డింగ్, మాధవరావు పేరు మీద తిరుపతి అవిలాల గ్రామంలో 305 చదరపు గజాల జి ప్లస్ ఫోర్ భవనం. అన్నమయ్య జిల్లా పుంగనూరు లోని వలపల వారి పల్లి గ్రామం వద్ద ఉన్న 242 చదరపు గజాల జి ప్లస్ వన్ భవనం. రామసముద్రం మండలం ఏటవాకిలి గ్రామం, పుంగునూరు మండలం మిలిమి దొడ్డి మాగంధపల్లె, రాగనపల్లి గ్రామాల్లో 14 ఎకరాల 09 సెంట్ల వ్యవసాయ భూమిని గుర్తించారు.

దీంతో పాటు చంద్రగిరి నియోజకవర్గం తొండవాడ–1 పాత కాలువ –2 మెండగుంట –1 చొప్పున మాధవరావు,అతడి భార్య పేరిట నాలుగు ఓపెన్ ప్లాట్లు. ఇవి కాకుండా రూ.7 లక్షలు విలువ చేసే మారుతి కారు, రూ.1 లక్ష విలువ చేసే రెండు ద్విచక్ర వాహనాలు,నగదు రూ.1లక్ష 64 వేల 900 రూపాయలు,1062 గ్రాముల బంగారం, 1.5 కేజీల వెండి వస్తువులతో పాటు రూ.20.51 లక్షల విలువైన గృహోపకరణాలు, రూ.4లక్షల బ్యాంకు బ్యాలెన్స్,రూ. 8లక్షల ఫిక్స్ డిపాజిట్లు స్వాధీనం చేసుకున్నారు. సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి

# కవితిలక, భారత్ భాషా భూషణ్, డా॥తిరునగరి స్మారక సాహిత్య పురస్కారాల ప్రదానం



హైదరాబాద్, నవంబర్ 9: ఆధునిక తెలుగు సాహిత్యంలో తనదైన ముద్రవేసిన ప్రముఖ కవి డాక్టర్ తిరునగరి అని పొట్టి శ్రీరాము లు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు,ఆచార్య టి.కిషన్ రావు అన్నారు. కవనమిత్ర సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో తెలుగు విశ్వవిద్యాలయం కమిటీ హాల్లో జరిగిన డాక్టర్ తిరునగరి సాహిత్య పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి కిషన్ రావు హాజరై ప్రసంగించారు. డాక్టర్ తిరునగరి సాహిత్య అభిమాని పెసరు లింగారెడ్డి ప్రతి ఏటా,ఆయన పేరిట ఉత్తమ గ్రంథాలకు పురస్కారాలను ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ పద్య సంపుటి విభాగంలో 'భూ విలాపం' గ్రంథ రచయిత అవధానం టీ హెచ్.నటరాజారావుకు,ఉత్తమ వచన కవితా సంపుటి విభాగంలో 'చింతల తొవ్వ' గ్రంథ రచయిత తుల శ్రీనివాస్లకు డాక్టర్ తిరునగరి స్మారక సాహిత్య పురస్కారాలు అందజేసి సత్కరించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు,ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి గారు విశిష్ట అతిథిగా హాజరై కవన మిత్ర సాహిత్య సేవను అభినందించారు. పురస్కార గ్రహీతలు శ్రీ అవధానం టి.హెచ్. నటరాజారావు,శ్రీ తుల శ్రీనివాస్ గారలకు హాజరైన సాహితీ మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రముఖ కవులు,సాహితీ వేత్తలు, రఘుశ్రీ,హెబ్బార్ నాగేశ్వర్ రావు, డాక్టర్ పెసరు వేణుగోపాల్ రెడ్డి,డాక్టర్ గడ్డం మోహన్రావు,డాక్టర్ తిరునగరి శ్రీనివాస్,గడ్డం లక్ష్మయ్య, డాక్టర్ సాగర్ల సత్తయ్య, బండిరాజుల శంకర్,డాక్టర్ పోరెడ్డి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# హేమవతి నందన్ బహుగుణ గర్వాల్ విశ్వవిద్యాలయం 11వ స్నాతకోత్సవంలో భారత రాష్ట్రపతి

న్యూఢిల్లీ, నవంబర్ 9:భారత రాష్ట్రపతి, శ్రీమతి ద్రౌపది ముర్ము ఈరోజు (నవంబర్ 8, 2023) శ్రీనగర్ (గర్వాల్)లో హేమవతి నందన్ బహుగుణ గర్వాల్ విశ్వవిద్యాలయం యొక్క 11వ స్నాతకోత్సవంలో పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ.. ఈ యూనివర్సిటీ ఏర్పాటులో ప్రజా ఉద్యమం ప్రధాన పాత్ర పోషించిందని పేర్కొన్నారు. 1970వ దశకంలో విద్య కోసం జరిగిన ఉద్యమం ఈ ప్రాంతంలో అభివృద్ధి చెందిన ప్రజా చైతన్యానికి ప్రతీక అని ఆమె అన్నారు.

1973లో హేమవతి నందన్ బహుగుణ విశ్వవిద్యాలయం స్థాపన అయినప్పటి నుంచి కాలానికి తగ్గట్టుగా మార్పులు చేర్పులు చేసుకున్నందుకు రాష్ట్రపతి సంతోషం వ్యక్తం చేశారు. ఈ రోజు మనం మహిళా సారథ్యం లోని అభివృద్ధి వైపు పయనిస్తున్నప్పుడు, 11వ స్నాతకోత్సవం 'సాధికారత కలిగిన మహిళలు, సంపన్న దేశం' అనే అంశం ఈ విశ్వవిద్యాలయం యొుక్క ప్రగతిశీల ఆలోచనను ప్రతిబింబిస్తుందని ఆమె అన్నారు.

ఉత్తరాఖండ్ ప్రజలు ఎప్పుడూ విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నారని రాష్ట్రపతి అన్నారు. విద్య పట్ల ప్రజల అనుబంధం రాష్ట్ర అక్షరాస్యత రేటులో కూడా ప్రతిబింబిస్తుందని, ఇది జాతీయ సగటు కంటే మెరుగ్గా ఉందని ఆమె అన్నారు. ఈ ప్రాంతం హిందీ సాహిత్యానికి సుమిత్రానందన్ పంత్ నుండి మనోహర్ శ్యామ్ జోషి, శివాని, హిమాన్షు జోషి మరియు మంగ్లేష్ దబ్రాల్ వరకు ఎందరో గొప్ప ప్రతిభను అందించిందని ఆమె పేర్కొన్నారు.

ఉత్తరాఖండ్ పర్యావరణపరంగా అత్యంత సున్నితమైన రాష్ట్రమని రాష్ట్రపతి అన్నారు. స్థిరమైన అభివృద్ధి మరియు వనరుల సరైన ఉపయోగం కోసం – పరిశోధన మరియు కొత్త ఆవిష్కరణలు అవసరమని ఆమె తెలిపారు. స్థానిక అవసరాలు మరియు పరిమితులను దృష్టిలో ఉంచుకుని ఆర్థికాభివృద్ధిని సాధించడం మరియు ఉపాధి అవకాశాలను సృష్టించడం ఒక సవాలు మరియు అవకాశం అని ఆమె అన్నారు. ఈ రాష్ట్రానికి చెందిన ఏకైక కేంద్రీయ విశ్వవిద్యాలయం కావడంతో హేమ వతి నందన్ బహుగుణ విశ్వవిద్యా లయం బాధ్యత మరింత ఎక్కువగా ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ విశ్వ విద్యాలయంలోని భాగస్వాములందరూ ప్రజల సంక్షేమం కోసం జ్ఞానాన్ని ఉపయోగించేందుకు కృషి చేయాలని ఆమె ఉద్ఘాటించారు.

హేమవతి నందన్ బహుగుణ యూనివర్సిటీ స్థాపించి ఈ ఏడాది డిసెంబర్ 1 నాటికి 50 ఏళ్లు పూర్తి చేసుకోవడం పట్ల రాష్ట్రపతి సంతోషం వ్యక్తం చేశారు. ఈ గోల్డెన్ జర్నీ గర్వించదగ్గ అవకాశం అని, అయితే భాగస్వాములందరూ భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించుకోవాలని, వాటిని విజయవంతం చేయాలని సంకల్పించుకోవాలని ఆమె అన్నారు.

గ్రాడ్యుయేషన్ విద్యార్థులు తమ మూలాలను మరచిపోవద్దని రాష్ట్రపతి సలహా ఇచ్చారు; సత్యం, నిజాయితీ మరియు న్యాయమైన వారి నైతిక విలువలతో ఎప్పుడూ రాజీపడకండి; మరియు అభివృద్ధి ప్రయాణంలో వెనుకబడిన ప్రజలకు తమ వంతు సహాయం చేయండి.

# నవంబర్ 10న 'ఆయుర్వేదం ఫర్ వన్ హెల్త్' ప్రచారం



న్యూఢిల్లీ, నవంబర్ 9:కేంద్ర ఆయుష్ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ అక్టోబరు 10, 2023న నెల రోజుల పాటు ప్రపంచవ్యాప్త ప్రచారాన్ని ప్రారంభించారు.

ఆయుర్వేదాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడం మరియు సామాన్య ప్రజల జీవనశైలిలో భాగం చేయడం మరియు ఆయుర్వేదం ద్వారా మానవ, జంతువు, మొుక్కలు మరియు పర్యావరణ సంక్షేమం యొక్క సమగ్ర ఆలోచనను సాధారణ ప్రజలకు వ్యాప్తి చేయడం ప్రధాన లక్ష్యం.

ప్రపంచంలోని దాదాపు 100 దేశాలకు చెందిన విద్యార్థులు, రైతులు మరియు సాధారణ ప్రజలు 'ఆయుర్వేదం ఫర్ వన్ హెల్త్' ప్రచారంలో చేరారు.

ఇప్పటి వరకు ఆయుర్వేద దినోత్సవ ప్రచారానికి సుమారు పన్నెండు కోట్ల మంది మద్దతు ఇచ్చారు, సుమారు 14 లక్షల మంది ప్రచారంలో 15 వేలకు పైగా పాల్గొనే కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

'ఆయుర్వేదం ఫర్ వన్ హెల్త్' ప్రచారానికి సంబంధించిన డిజిటల్ రీచ్ ఇప్పటివరకు దాదాపు 90 దేశాలకు చేరుకుంది

చండీగఢ్‌లో ఏర్పాటు చేసిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో కేంద్ర ఆయుష్ మరియు మహిళా శిశు అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ ముంజపరా మహేంద్రభాయ్ పాత్రికేయులతో ఆయుర్వేద దినోత్సవం మరియు ఆయుర్వేద దినోత్సవ సన్నాహాలు మరియు మంత్రిత్వ శాఖ సాధించిన విజయాల గురించి వివరంగా చర్చించారు. గత 9 సంవత్సరాలలో ఆయుష్.

'ఒకే ఆరోగ్యం కోసం ఆయుర్వేదం' క్యాంపెయిన్‌లో సుమారు వంద దేశాల నుంచి రైతులు, విద్యార్థులు, సామాన్యులు చేరారని, ఇప్పటి వరకు దాదాపు 12 కోట్ల మంది 'ఆయుర్వేదం ఫర్ వన్ హెల్త్ క్యాంపెయిన్'కు తమవంతు సహకారాన్ని అందించారని తెలిపారు. ఈ ప్రచారంలో సుమారు 15 వేల మంది ప్రజల భాగస్వామ్య కార్యకలాపాల్లో దాదాపు 14 లక్షల మంది పాల్గొన్నారు మరియు ఈ ప్రచారం ప్రపంచవ్యాప్తంగా 90 దేశాలలో డిజిటల్ రీచ్‌ను నమోదు చేసింది. 'ఆయుర్వేదం ఫర్ వన్ హెల్త్' ప్రచారం యొక్క ప్రజా సందేశం ప్రపంచ ప్రజల భాగస్వామ్యంతో అంతర్జాతీయ ప్రజా ఉద్యమంగా మారింది.

'ఆయుర్వేదం ఫర్ వన్ హెల్త్' అనే గ్లోబల్ క్యాంపెయిన్ యొక్క విజయాన్ని 8వ ఆయుర్వేద దినోత్సవం, 10 నవంబర్ 2023న హర్యానాలోని పంచకులలో జరుపుకుంటారు. కేంద్ర ఆయుష్ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ 10 అక్టోబర్ 2023న ఢిల్లీ నుండి ఈ ప్రపంచ ప్రచారాన్ని ప్రకటించారు. ప్రతి సంవత్సరం ధన్వంతరి జయంతి రోజున, ఆయుష్ మంత్రిత్వ శాఖ ద్వారా 'ఆయుర్వేద దినోత్సవం' నిర్వహిస్తారు. 'ఆయుర్వేదం ఫర్ వన్ హెల్త్' అనే గ్లోబల్ సందేశంతో, ఈ ప్రచారం భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా నెల రోజుల పాటు విజయవంతంగా నిర్వహించబడింది.

ఆయుష్ మంత్రిత్వ శాఖతో అనుబంధించబడిన వివిధ సంస్థలు వివిధ కార్యకలాపాల ద్వారా రైతులు, యువత మరియు ప్రజలను 'ఒక ఆరోగ్యం కోసం ఆయుర్వేదం' ప్రచారంతో అనుసంధానించాయి. దేశవ్యాప్తంగా రైతులు సమావేశాలు, చర్చలు మరియు వర్క్‌షాప్‌ల ద్వారా ఒక్కొక్కరుగా ఆయుర్వేద దినోత్సవ ప్రచారంలో చేరారు. ఈ ప్రచారంతో యువతను కనెక్ట్ చేసేందుకు, దేశవ్యాప్తంగా 11 నగరాల్లోని యువకుల బృందాలు 'ఆయుర్వేదం ఫర్ వన్ హెల్త్' క్యాంపెయిన్‌తో వీధుల్లోకి వచ్చి ఆయుర్వేద దినోత్సవ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి దేశవ్యాప్తంగా బైకర్స్ ర్యాలీ నిర్వహించారు. రాయబార కార్యాల యాలు మరియు రాష్ట్ర ప్రభుత్వాలలో సమావేశాలు నిర్వహించడం, ఆరోగ్య సంరక్షణ శిబిరాలు మరియు ర్యాలీలు నిర్వహించడం, స్వచ్ఛంద సంస్థల ద్వారా మొదలైన వాటి ద్వారా, ఆయుష్ మంత్రిత్వ శాఖ ఈ ప్రచారాన్ని కోట్లాది మందికి విస్తరిం చింది. అఅఖీయా (సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేద సైన్సెస్), 'ఆయుర్వేద దినోత్సవం' నిర్వహణకు నోడల్ ఏజెన్సీ, 'ఆయుర్వేదం ఫర్ వన్ హెల్త్' ప్రచారంతో ప్రపంచం నలుమూలల నుండి ప్రజలను కనెక్ట్ చేయడానికి మైక్రో వెబ్‌సైట్ www.ayurvedaday.org.inని అభివృద్ధి చేసింది.

ఈ ప్రచారాన్ని విజయవంతం చేయడంలో, సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేద శాస్త్రాలు, రీజినల్ కమ్ ఫెసిలిటేషన్ సెంటర్)/ (స్టేట్ మెడిసినల్ ప్లాంట్ బోర్డ్) మరియు (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్), సెంట్రల్ ఆయుర్వేద పరిశోధనా సంస్థ ఢిల్లీ మరియు పాటియాలా, లక్నో, నాగ్‌పూర్, జైపూర్, విజయవాడ (విశాఖపట్నం), తిరువనంతపురం మరియు అహ్మదాబాద్‌లోని నేషనల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద, డాక్టర్ లక్ష్మీపతి నేషనల్ ఆయుర్వేద పరిశోధనా సంస్థ మరియు కెప్టెన్ శ్రీనివాస్ మూర్తి సెంట్రల్ ఆయుర్వేద పరిశోధనా సంస్థ, చెన్నై మరియు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ హెరిటేజ్ హైదరాబాద్ తదితరుల సహకారం అందించారు.

# కోట్ల నిధులు సీఎం జగన్ జేబులోకి వెళ్తున్నాయి

**–జిల్లాలో వలసల నివారణలో జగన్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైది**
**–శ్రీశైలం డ్యాం మరమ్మత్తులకు కేంద్రం విడుదల చేసిన నుదులు ఏమి చేసారు**
**–ఏపి బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి సంచలన ఆరోపణలు**

కర్నూలు నవంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: కోడుమూరులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతుభరోసా నిధులలో కేంద్ర వాటాను కూడా తన వాటాగా జగన్ ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. సిల్వర్ జుబ్లీ, త్రిపుల్ ఐటీ కళాశాలలకు కేంద్రం నిధులు మంజూరు చేస్తే.. ఇప్పటి వరకు కనీస సౌకర్యాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీశైలం డ్యాం మరమ్మత్తులకు కేంద్రం విడుదల చేసిన రూ. 720 కోట్లలో ఎంతమేర పనులు చేశారో జగన్ చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వలసల నివారణలో జగన్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, వలస నివారణ కొరకు ఉపాధి హామీ కింద కేంద్రం ఇచ్చిన నిధులను జగన్ పక్కదారి పట్టించడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఎన్నికలపుడు రైతు పంటల మద్దతుధర స్థిరీకరణ కోసం ఫండ్ ఏర్పాటు చేస్తానని హామిచ్చిన జగన్.. తర్వాత మాటతప్పడం వాస్తవం కాదా అని మండిపడ్డారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఏటా కేంద్రం ఇచ్చిన రూ.350 కోట్ల నిధులు జగన్ జేబులోకి వెళ్తున్నాయని ఆరోపించారు. జిల్లాలో సాగు, తాగు నీటి ప్రాజెక్టులు ఏర్పాటు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని పురందేశ్వరి విమర్శించారు

# ఇండియా-ఇథియోపియా జాయింట్ ట్రేడ్ కమిటీ 6వ సెషన్ ఇథియోపియాలోని అడిస్ అబాబాలో విజయవంతం

న్యూఢిల్లీ, నవంబర్ 9:6వ సెషన్ ఆఫ్ ఇండియా-ఇథియోపియా జాయింట్ ట్రేడ్ కమిటీ (JTC) ఇథియోపియాలోని అడిస్ అబాబాలో నవంబర్ 6-7, 2023 వరకు నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఆర్థిక సలహాదారు, వాణిజ్య శాఖ, వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ, ప్రభుత్వం సహ అధ్యక్షత వహించారు. భారతదేశం, శ్రీమతి ప్రియా పి. నాయర్ మరియు ఇంటర్నేషనల్ అండ్ రీజినల్ ట్రేడ్ ఇంటిగ్రేషన్ యొక్క లీడ్ ఎగ్జిక్యూటివ్, మినిస్ట్రీ ఆఫ్ ట్రేడ్ ఉ రీజినల్ ఇంటిగ్రేషన్, ఇథియోపియా, Mr. Tages Mulugeta. ఇథియోపియాలోని భారత రాయబారి శ్రీ రాబర్ట్ షెట్‌కిన్‌టాంగ్ మరియు ఇరువైపుల ఇతర సీనియర్ అధికారులు కూడా జెటిసిలో పాల్గొన్నారు.

ద్వైపాక్షిక వాణిజ్యానికి ఆటంకం కలిగించే అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు మరియు రెండు దేశాల మధ్య వాణిజ్య ప్రమోషన్‌ను సులభతరం చేయడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి.

ఇథియోపియాకు చెందిన ఎత్‌స్విచ్‌తో భారతదేశం యొక్క యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (UPI)లో సహకరించడానికి ఇథియోపియన్ పక్షాన్ని భారతదేశం ఆహ్వానించింది. అంతేకాకుండా, ద్వైపాక్షిక వాణిజ్యాన్ని పెంపొందించడానికి మరియు విదేశీ మారకద్రవ్యాన్ని పరిరక్షించడానికి సహాయపడే స్థానిక కరెన్సీలో వాణిజ్య లావాదేవీలను పరిష్కరించే అవకాశాన్ని అన్వేషించాలని భారతదేశం ఇథియోపియాను కోరింది.

భారతదేశం-ఇథియోపియా JTC యొక్క 6వ సెషన్‌ల చర్చలు రెండు దేశాల మధ్య సాంప్రదాయకంగా స్నేహపూర్వక మరియు ప్రత్యేక సంబంధాలను ప్రతిబింబిస్తూ స్నేహపూర్వకంగా మరియు ముందుకు సాగాయి.

ద్వైపాక్షిక వాణిజ్యం మరియు పెట్టుబడి సంబంధాలలో ఇటీవలి పరిణామాలపై ఇరుపక్షాలు ఒక వివరణాత్మక సమీక్షను చేపట్టాయి మరియు ఈ సంబంధాన్ని మరింత పెంచడానికి భారీ సంభావ్యత ఉందని పేర్కొన్నారు. ఈ ప్రభావానికి, ద్వైపాక్షిక వాణిజ్యం మరియు పరస్పర ప్రయోజనకరమైన పెట్టుబడులు రెండింటినీ పెంపొందించడానికి రెండు వైపులా దృష్టి సారించే అనేక రంగాలను గుర్తించారు. వీటిలో హెల్త్ అండ్ ఫార్మాస్యూటికల్స్, ఆటోమొబైల్స్, టెక్స్‌టైల్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్‌లు, ఫుడ్ అండ్ ఆగ్రో ప్రాసెసింగ్ మొదలైనవి ఉన్నాయి. స్టాండర్డైజేషన్ ఉ క్వాలిటీ అస్యూరెన్స్ మరియు కస్టమ్స్ ప్రొసీజర్ల రంగంలో అవగాహన ఒప్పందం (ఎంఓయులు) కోసం జరుగుతున్న చర్చల పురోగతిని కూడా ఇరుపక్షాలు సమీక్షించాయి మరియు వాటిని త్వరితగతిన ముగించేందుకు అంగీకరించాయి. ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందాన్ని త్వరగా ఖరారు చేయాలని ఇథియోపియన్ పక్షాన్ని భారతదేశం అభ్యర్థించింది.

ఫెడరల్ డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇథియోపియా ఆఫ్రికన్ ప్రాంతంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటి, 2021-22 సంవత్సరంలో 6.4% వృద్ధి అంచనా వేయబడింది. భారతదేశం మరియు ఇథియోపియా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 2022-23లో USD 642.59 మిలియన్లుగా ఉంది. ఇథియోపియాకు భారతదేశం రెండవ అతిపెద్ద ఎగుమతిదారు. ఇథియోపియాలోని మొదటి మూడు విదేశీ పెట్టుబడిదారులలో భారతీయ కంపెనీలు ఉన్నాయి, ప్రస్తుతం 5 బిలియన్ డాలర్ల భారతీయ పెట్టుబడులు ఉన్నాయి, వీటిలో సుమారు USD 3-4 బిలియన్లు భూమిపై ఉన్నట్లు అంచనా. భారతీయ కంపెనీలు వ్యవసాయం మరియు పూల పెంపకం, ఇంజనీరింగ్, ప్లాస్టిక్స్, తయారీ, పత్తి మరియు వస్త్రాలు, నీటి నిర్వహణ, ఫార్మాస్యూటికల్స్ మరియు ఆరోగ్య సంరక్షణ వంటి వివిధ రంగాలలో పెట్టుబడులు పెట్టాయి.

# పెండింగ్‌లో ఉన్న విషయాలను పారవేయడం మరియు క్లీనెస్ డ్రైవ్‌లను చేపట్టడం కోసం ప్రత్యేక ప్రచారం 3.0



న్యూఢిల్లీ, నవంబర్ 9:పెండింగ్‌లో ఉన్న విషయాలను పరిష్కరించడం మరియు క్లీన్‌నెస్ డ్రైవ్‌లను చేపట్టడం కోసం అక్టోబర్, 2023 ప్రారంభంలో ప్రారంభించిన నెల రోజుల ప్రత్యేక ప్రచార 3.0ని కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ విజయవంతంగా పూర్తి చేసింది. సన్నాహక దశలో, మంత్రిత్వ శాఖ పరిధిలోని అన్ని కార్యాలయాలకు ప్రచారం గురించి తెలియజేయబడింది మరియు పెండెన్సీ మరియు ఇతర పారామితులను గుర్తించమని ఆదేశించబడింది. ప్రచార స్థలాలను ఎంచుకోవడానికి ఆదేశాలు కూడా ఇవ్వబడ్డాయి.ప్రత్యేక ప్రచారం 3.0 ముగింపు వారంలో, క్లీనింగ్ కోసం గుర్తించబడిన మొత్తం 10 ప్రచార స్థలాలు శుభ్రం చేయబడ్డాయి. ఉపయోగించలేని ఫర్నిచర్ మంత్రిత్వ శాఖలోని కార్యాలయ కారిడార్‌లను అలంకరించే ఉపయోగకరమైన ప్రదర్శన వస్తువులుగా మార్చబడింది. భౌతిక మరియు ఎలక్ట్రానిక్ ఫైల్‌లను సమీక్షించడం, కలుపు తీయడం మరియు మూసివేయడం వంటి వాటికి సంబంధించి 100% విజయం సాధించబడింది. పెండింగ్‌లో ఉన్న PMO MP రిఫరెన్స్‌లు మరియు పెండింగ్‌లో ఉన్న ప్రజా ఫిర్యాదులను పరిష్కరించడంలో కూడా 100% విజయం సాధించబడింది. ఇంకా, 16,969 STP ఫారమ్‌లు ప్రాసెస్ చేయబడ్డాయి/ఫైనలైజ్ చేయబడ్డాయి. ఆదాయం రూ. స్క్రాప్ మెటీరియల్‌ని పారవేయడం ద్వారా 3.58 లక్షలు (సుమారు.) ఉత్పత్తి చేయబడింది.

ప్రచార దశలో, సన్నాహక దశలో గుర్తించిన అన్ని పెండింగ్‌లు మరియు ఇతర పనులను పారవేసేందుకు మంత్రిత్వ శాఖ, ప్రాంతీయ కార్యాలయాలు మరియు అనుబంధ కార్యాలయాలు ప్రత్యేక ప్రయత్నాలు చేశాయి. ఈ దిశలో పురోగతిని కార్యదర్శి మరియు జాయింట్ సెక్రటరీ స్థాయి అధికారుల వద్ద పర్యవేక్షించారు. వివిధ పారామితులలో సాధించిన విజయాలు SCPDM పోర్టల్‌లో క్రమం తప్పకుండా అప్‌లోడ్ చేయబడ్డాయి, ప్రత్యేకించి పాత ఫిజికల్ ఫైల్‌లను సమీక్షించడం మరియు కలుపు తీయడం, పబ్లిక్ ఫిర్యాదులను పరిష్కరించడం, PMO సూచనలు, రాష్ట్ర ప్రభుత్వ సూచనలు,MP సూచనలు, , కార్యాలయ ఆవరణలు/ప్రచార సైట్‌లలో సుందరీకరణ మరియు పరిశుభ్రత. మరియు పాత మరియు పనికిరాని వస్తువులను పారవేయడం.

శాస్త్రి భవన్‌లోని ప్రధాన కార్యాలయంతో పాటు, O/o ప్రాంతీయ డైరెక్టర్లు, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ ఉ అధికారిక లిక్విడేటర్లు వంటి ప్రాంతీయ కార్యాలయాలు మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార పరిధిలోని అన్ని కార్యాలయాలు మరియు సంస్థలు ఈ ప్రత్యేక ప్రచారంలో చురుకుగా పాల్గొన్నాయి.

# బిఆర్ఎస్, కాంగ్రెస్ గెలిస్తే మధ్యంతర ఎన్నికలే - బిజెపి గెలిస్తే పేదోడే బిసి సిఎం -బండి



ఆదిలాబాద్, నవంబర్ 9:వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్, కాంగ్రెస్ ఎంఎల్ఎలు గెలిస్తే వచ్చేవి మధ్యంతర ఎన్నికలేనని, బిజేపిని గెలిపిస్తే పేదోడే బిసి సిఎం అవుతాడని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంగనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ అన్నారు.మంచిర్యాల జిల్లా ఖానాపూర్ అసెంబ్లీ నియోజక వర్గంలోని జన్నారం మండల కేంద్రంలో గురువారం సాయంత్రం బిజెపి సింహ గర్జన సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిధులుగా హాజరైన ఆయన మాట్లాడుతూ,రానున్న ఎన్నికల్లో దొరల పార్టీ అయిన బిఆర్ఎస్ ను గెలిపించినట్లయితే ముఖ్యమంత్రి పదవి కోసం మంత్రి కేటిఆర్,అటు ఎంఎల్ సి కవిత,మంత్రి హరీష్ రావు,రాజ్యసభ సభ్యుడు సంతోష్ కొట్లాడి తప్పకుండా మధ్యంతర ఎన్నికలే వస్తాయన్నారు. కాంగ్రెస్ గెలిపిస్తే కాంగ్రెస్ లో రెడ్డిల రాజ్యంతో 10 మంది ముఖ్యమంత్రులంటు కొట్లాడుకుని తప్పకుండా మధ్యంతర ఎన్నికలు వస్తాయని ఆయన జోస్యం చెప్పారు.

పేద ప్రజలు మధ్యంతర ఎన్నికలు కావాలా, హిందుత్వ నినాదంతో దేశం, రాష్ట్రం సుస్తిరంగా ఉంటాలని మోడి నాయకత్వంతో పేదడే బిసి సిఎం కావాలా ప్రజలే నిర్ణయించుకోవాలని ఆయన చెప్పారు.ఓటర్లైన ప్రజలు డబ్బులు, మద్యం ఎవరు ఇచ్చినా తీసుకుని ప్రజా సేవలో ముందుండే బిజేపి ఖానాపూర్ ఎంఎల్ఎ అభ్యర్థి రాథోడ్ రమేష్ ను , మంచిర్యాలలో బిజేపి ఎంఎల్ ఎ అభ్యర్థి రఘునాథరావును ఓట్లు వేసి గెలిపిస్తే ఈ ప్రాంతం తప్పకుండా అభివృద్ధి చెందుతున్నారు.పేదల పార్టీ అయిన బిజెపి నిరంతరం పేదల కోసమే చాలా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని, గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందంటే అది కేంద్రం పంపించే బిజేపి నిధుల వల్లనే అని ఆయన చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలనను , తొమ్మిదిన్నరేళ్ల బిఆర్ఎస్ పరిపాలనను ప్రజలు చూశారని, ఆ ప్రబుత్వాల పరిపాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని,నిధులు నియమాకాలు, ఉద్యోగాల పేరుతో ఏర్పడిన తెలంగాణాలో ఏ ఒక్కరికి ఉద్యోగాలు రాకుండా కేవలం ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు కుటుంబంలోని కెసిఆర్ కు సిఎం పదవి,కిటిఆర్ కు, హరీష్ రావు కు మంత్రి పదవులు కవితకు ఎంఎల్ సి పదవి,సంతోష్ రావుకు రాజ్యసభ పదవులతో ప్రతి నెల రూ.10లక్షల వరకు జీతాలు వస్తున్నాయని అన్నారు.

కొట్లాడి సాధించుకున్న తెలంగాణాలో ఉద్యోగాలు లేక యువత అష్టకష్టాలు పడుతుందని, పేదలు పేదలుగా ఉన్నారని, అవినీతి రాజ్యం ఎలుతుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్, మంచిర్యాల ఎంఎల్ ఎ అభ్యర్థులు రాథోడ్ రమేష్,రఘునాథరావు, బిజెపి జిల్లా, మండల నాయకులు రిథిష్ రాథోడ్,అజ్మీరా హరి నాయక్, కొంతం శంకరయ్య,తమ్మినేని శ్రీనివాస్, మధుసుధన్ రావు, గోలి చందు,నియోజక వర్గంలోని పలు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

# మేనకూరులో ఏం జరుగుతోంది? ఆందోళనమిస్టరీగా మారిన మరణాలు



చిత్తూరు. నవంబర్ 9:తక్కువ కూలీ ఇస్తూ.. ఎక్కువ పనిగంటలతో శ్రమ దోపిడీ చేస్తున్నారని అక్కడి కార్మికులు భగ్గుమన్నారు. కంపెనీ తీరును నిరసిస్తూ పరిశ్రమ ఎదుట భైటాయించి ఆందోళనకు దిగారు. ఈ ఘటన తిరుపతి జిల్లా నాయుడుపేటలో గురువారం జరిగింది. నాయుడుపేట మండలం మేనకూరు పారిశ్రామిక వాడలోని లాయల్ టెక్స్‌టైల్స్ యాజమాన్యం శ్రమ దోపిడీకి పాల్పడుతోందని కార్మికులు నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు.

జీతాలు సరిగా ఇవ్వడం లేదు..

జీతాలు సరిగా ఇవ్వకుండా కడుపులు మాడుస్తూ కార్మికుల పొట్టకొడుతున్నారని కన్నీటితో కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, పరిశ్రమ ముందు బైటాయించి ఆందోళనకు దిగిన కార్మికులతో యాజమాన్య ప్రతినిధులు శాంతి చర్చలకు వచ్చారు. ఇక.. పరిశ్రమలో పనిచేస్తున్న కొందరి వేధింపులు అధికంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. వందలాది మంది కార్మికుల ఆందోళనతో పరిశ్రమ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఇక్కడ జరిగే మరణాలు కూడా మిస్టరీగా మారడంపై కార్మికులు పలు అనుమానాలు వ్యక్తం చేశారు.

# మిరప పంట పొలంలో గంజాయి మొక్కలు.. కేసు నమోదు

మహబూబ్‌నగర్, నవంబర్ 9:జోగులాంబ గద్వాల జిల్లాలో విశ్వసనీయ సమాచారం మేరకు గట్టు మండలంలోని బలిగెర గ్రామం పోతుల ఈరన్న మిరప పొలంలో గంజాయి మొక్కల వేశారన్న సమాచారంతో పొలంలో గంజాయి మొక్కల కోసం సోదా చేయగా (45) గంజాయి మొక్కలను గుర్తించారు.

వాటిని పెకిలించడం జరిగిందని, శాంపిల్ తీసిన తరువాత మిగిలిన మొక్కలను కాల్చివేయడం జరిగిందని పోలీసులు తెలిపారు.

వీటిని పెంచిన ఈరన్నను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చగా ఈరన్నకు మెజిస్ట్రేట్ రిమాండ్ కు తరలించినట్లు ఎక్సైజ్ అధికారి జీడీ గోపాల్ తెలిపారు.

పొలంలో దొరికిన గంజాయి మొక్కల విలువ 4 లక్షల 50 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ దాడుల్లో ఇన్ స్పెక్టర్లు గోపాల్ జీడీ, పటేల్ బానోత్, సబ్ ఇన్ స్పెక్టర్లు రాజేందర్, క్రిష్ణ, కానిస్టేబుళ్లు వేణు, మహేష్, రాజు, షబ్బీర్ లు పాల్గొన్నారు.

# నామినేషన్ వేసిన కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నల్గొండ నవంబర్ 9: ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మునుగోడు అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరఫున మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గురువారం పార్టీ నాయకులతో కలిసి చండూర్ లోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి దామోదర్ రావుకు తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈరోజు మంచి రోజు కావడంతో మామూలుగా ఒక సెట్ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈనెల 10 వ తేదీన పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలతో తరలివెళ్లి రెండవ సెట్ నామినేషన్ వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# నామినేషన్ వేసిన బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి



నల్గొండ నవంబర్ 9: ఉమ్మడి నల్లగొండ జిల్లా మునుగోడు అసెంబ్లీ స్థానానికి బిజెపి అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి గురువారం చౌటుప్పల్ నుండి నాయకులు, కార్యకర్తలతో కలిసి వివిధ మండలాల మీదుగా చండూరుకు చేరుకొని కేంద్రమంత్రి అనురాగ్ ఠాగూర్ తో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారి దామోదర్ రావు కు తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఆయన వెంట మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి, పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి దూడెల భిక్షంగౌడ్, చలమల్ల నరసింహారెడ్డి ఉన్నారు.

# సువిధాతో ఎంతో సులువు

## -జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ రాజర్షి షా

సాధారణ ఎన్నికలు 2023 ,ఎన్నికల నియమావళి లో బాగంగా వివిధ రాజకీయ పార్టీలు,అభ్యర్థులు ,పబ్లిక్ మీటింగ్ లు ,ర్యాలీలు , వివిధ ప్రచార వాహనాలు, తాత్కాలిక పార్టీ కార్యాలయా లు, మైక్ లు , లౌడ్ స్పీకర్లు,బ్యారికేడ్స్, హెలికాప్టర్ లాండింగ్, లాంటి అన్ని రకాల అనుమతుల కోసం సువిధా ఆన్ లైన్ పోర్టల్ లో ధరఖస్తు చేసుకోని , అనుమతి పొందాలని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సరైన వివరాలు దరఖస్తులో పొందపరిచిన వివిధ రాజకీయ పార్టీలా,అభ్యర్థుల యొక్క ధరఖస్తు కు కేవలం 48 గంట లో నే అనుమతి పొందడం జరుగుతుందని తెలిపారు.సువిధ ఆన్ లైన్ పోర్టల్ ని జిల్లా ప్రజలు ,వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ఉపయోగించుకోవలన్నరు.ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలి .... సి-విజిల్ యాప్ ప్రతి పౌరుడు ఆయుధం ...ఓటర్ లను మభ్యపెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫోటోలు, లైవ్ వీడియోలను సి - విజిల్ యాప్ ద్వారా తీసి పంపాలని,సి-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదు లపై వంద నిమిషాలలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని, లైవ్ ఫోటోలు, వీడియోలను తీసేటప్పుడు, అప్లోడ్ చేసే సమయంలో జి.పి.ఎస్. ఆన్ లో ఉంచాలని, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ ద్వారా ఆటోమేటిగ్గా లోకేషన్ నమోదు అవుతుందని, సభలు, సమావేశాల్లో విద్వేషపూరిత కామెంట్స్ చేసిన, పార్టీ అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతులు లాంటి వివరాలను, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించిన, ఇతర ఎన్నికల ఉల్లంఘనలపై లైవ్ ఫోటోలు, వీడియోలు సి - విజిల్ యాప్ ద్వారా పంపాలి.యువత సి-విజిల్ యాప్ ను ఉపయోగించి ఎన్నికల్లో జరిగే అక్రమాలను, ఉల్లంఘన లను తమ దృష్టికి తీసుకుని రావాలని, 24 గంటలు కలెక్టరేట్ కార్యాలయంలోని సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం నుండి సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేయడం జరుగుతున్నదని, ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్ లను గోప్యంగా ఉంటాయి.సి-విజిల్ యాప్ ను తమ ఫోన్ లలో ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని తమ చుట్టుపక్కల జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అప్లోడ్ చేయాలని, సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి, వంద నిమిషాలలో చర్యలు తీసుకోవడం జరుగుతుంది.డయల్ 1950 టోల్ వివిధ రాజకీయ పార్టీలు , లేదా అభ్యర్థులు చేసే ప్రలోభాలు నగదు ,మద్యం, చీరలు,వస్తువుల లాంటి సంబందించిన పిర్యాదులను 1950 టోల్ ఫ్రీ కి ఫోన్ లో సమాచారం ఇవ్వలని, 24 గంటలు అందుబాటులో ఉంటదని ,ప్రజలు సంప్రదించాలని తెలిపారు.


# బంక్‌ల్లో కనీస సౌకర్యాలు అవశ్యం

## -పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్




రంగ రెడ్డి జిల్లా నవంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);పెట్రోల్ బంక్ ల్లో ఇంధన నాణ్యత, పరిమాణం ఖచ్చితత్వం తో పాటుగా తాగే నీళ్లు ,మరుగు దొడ్ల సౌకర్యం కూడా వినియోగదారుల కు విధిగా, పరిశుభ్రం గా అందుబాటు లో ఉంచాలని పౌరసరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.గురువారం నాడు ఆయన కడ్తాల్ లో పెట్రోల్ బంక్ ల ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..పెట్రోల్ బంక్ లను సేవా భావం తో నిర్వహించాలని సూచించారు.కనీస సౌకర్యాలు కల్పించడం భాధ్యత అని చెప్పారు.ఒక వేళ మరుగు దొడ్లు పరిశుభ్రంగా లేక పోతే జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. వినియోగదారుడే ముఖ్య అతిథి అన్న సంగతి పెట్రోల్ బంక్ వాళ్లు మరవరాదని గుర్తు చేశారు.

# ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి మోసపోవద్దు : మంత్రి ఎర్రబెల్లి



జనగామ, నవంబర్ 9: పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. గురువారం దేవరుప్పుల మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా దేవరుప్పులలోని కొత్తవాడలో కలియ తిరుగుతూ..అక్కడి ప్రజల కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.

గతంలో ఎన్నడూ జరుగనంత అభివృద్ధి బీఆర్ఎస్ పాలనలో జరిగిందన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను సీఎం కేసీఆర్ అన్నీ రంగాల్లో అభివృద్ధి చేశారు. అందుకు నిదర్శనం కేంద్ర ప్రభుత్వం అనేక అవార్డులు, రివార్డులు అందజేయమేనన్నారు. ఎన్నికల సమయంలో మాయ మాటలతో వస్తున్న కాంగ్రెస్, బీజేపీల మాటలు నమ్మొద్దన్నారు. చేస్తున్న అభివృద్ధిని చూసి మరోసారి బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని, తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# జిల్లా స్థాయి జానపద నృత్య పోటీలు

మెదక్, నవంబర్ 9:(నేటినిజం ప్రతినిధి):పాపులేషన్ ఎడ్యుకేషన్ సెల్ ఎస్సిఆర్టీ ఆదేశానుసారం జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జానపద నృత్య పోటీలు కేజిబివి మెదక్ లో జరిగాయి. ఈ పోటీలలో వివిధ మండలాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు.ముగింపు కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి రాధా కిషన్ హాజరై గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు.ఈ పోటీలలో ప్రథమ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంట, ద్వితీయ స్థానం కెజిబివి అల్లా దుర్గ్ ,తృతీయ స్థానం కెజిబివి మెదక్ విద్యార్థులు సాధించారు.ఈ పోటీల్లో ప్రథమ స్థానం పొందిన చేగుంట విద్యార్థులు ఈ నెల పదవ తేదీ నాడు హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ఆకాడమిక్ అధికారి సుదర్శన మూర్తి,మండల విద్యాధికారి నీలకంతం , కెజిబివి ఎస్వో కవిత పాల్గొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా అంజాగౌడ్, లక్ష్మీ ప్రసన్న ,ప్రవీణ్ వ్యవ హరించారు.ఉపాధ్యాయులు సిద్దు ,రాజు,భిక్షపతి,నర్సింలు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



